# First Trilateral Working Group Meeting between India, Iran and Uzbekistan on joint use of Chabahar Port

December 14, 2020

---

## చాబహార్ పోర్టు ఉమ్మడి వినియోగంపై భారత్, ఇరాన్ మరియు ఉజ్బెకిస్థాన్ల మధ్య తొలి త్రైపాక్షిక వర్కింగ్ గ్రూపు సమావేశం

డిసెంబర్ 14, 2020

1. చాబహార్ పోర్టును ఉమ్మడిగా ఉపయోగించుకోవడంపై భారత్, ఇరాన్ మరియు ఉజ్బెకిస్థాన్ల మధ్య తొలి త్రైపాక్షిక వర్కింగ్ గ్రూపు సమావేశం 14 డిసెంబర్ 2020న వర్చువల్గా జరిగింది.

2. భారత ప్రభుత్వ సెక్రటరీ (షిప్పింగ్) శ్రీ సంజీవ్ రంజన్, రిపబ్లిక్ ఆఫ్ ఉజ్బెకిస్థాన్ రవాణా శాఖ ఉప మంత్రి శ్రీ డి. డెహ్కనోవ్ మరియు ఇస్లామిక్ రిపబ్లిక్ ఆఫ్ ఇరాన్ రవాణా శాఖ ఉప మంత్రి శ్రీ షహ్రమ్ అదామ్నెజాద్లు ఈ సమావేశానికి ఉమ్మడిగా నేతృత్వం వహించారు.

3. ఈ సమావేశం సందర్భంగా, వాణిజ్యం మరియు ట్రాన్సిట్ ప్రయోజనాల కోసం చాబహార్ పోర్టును ఉమ్మడిగా ఉపయోగించుకోవడం గురించి అలాగే ప్రాంతీయ అనుసంధానతను మరింత పెంచుకోవడంపై ఇందులో పాల్గొన్నవారు చర్చించారు. కోవిడ్ మహమ్మారి నేపథ్యంలో ఈ ప్రాంతానికి మానవతా సహాయాన్ని అందించడంలో చాబహార్ పోర్టు పోషించిన కీలక పాత్రను అన్ని పక్షాలు నొక్కిచెప్పాయి.

4. 2021 జనవరిలో భారత్ నిర్వహించనున్న అంతర్జాతీయ మారిటైమ్ సదస్సు సందర్భంగా “చాబహార్ దినోత్సవం” జరపాలన్న భారత్ ప్రతిపాదనను అన్ని పక్షాలు స్వాగతించాయి.

5. ప్రధాన మంత్రి శ్రీ నరేంద్ర మోదీ మరియు ఉజ్బెకిస్థాన్ అధ్యక్షుడు గౌరవనీయ శ్రీ షవ్కత్ మిర్జియోయేవ్ల మధ్య 11 డిసెంబర్ 2020న జరిగిన వర్చువల్ సదస్సు సందర్బంగా తీసుకున్న నిర్ణయాలకు కొనసాగింపుగా ఈ సమావేశం చోటుచేసుకుంది.

**న్యూఢిల్లీ**
**డిసెంబర్ 14, 2020**

DISCLAIMER: This is an approximate translation. The original is available in English on MEA’s website and may be referred to as the official press release.